ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.20.09.2026 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. న్యూఢిల్లీలో జరుగుతున్న వాతావరణ మార్పుల భవిష్యత్తుపై అంతర్జాతీయ సదస్సు ముగింపు సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సాయంత్రం ప్రసంగిస్తారు.

2. అక్టోబర్ 1 నుండి సబ్సిడీ గృహావసరాల ఎల్‌పీజీ సిలిండర్ల రీఫిల్స్ కోసం బయోమెట్రిక్ ఆధార్ ఆథెంటికేషన్ తప్పనిసరి అని ప్రభుత్వం తెలిపింది.

3. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, మాహే, తమిళనాడు, అండమాన్ నికోబార్ దీవులలో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంద ని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

4. జపాన్‌లో జరుగుతున్న ఆసియా గేమ్స్ లో మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్ విభాగంలో భారత షూటర్లు రజత పతకం సాధించి దేశానికి తొలి పతకాన్ని అందించారు.

**PREZ- ENVIRONMENT CONFERENCE**

న్యూఢిల్లీలో జరుగుతున్న వాతావరణ మార్పుల భవిష్యత్తుపై అంతర్జాతీయ సదస్సు ముగింపు సమావేశంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈ సాయంత్రం ప్రసంగిస్తారు. జాతీయ పసిఫిక్ ట్రిబ్యునల్ ఆధ్వర్యంలో ఈ రెండు రోజుల సదస్సు నిర్వహించబడుతోంది. ఈ ముగింపు వేడుకలో కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్, సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.వి. నాగరత్న, సోలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, తదితరులు పాల్గొననున్నారు. ఈ అంతర్జాతీయ

సదస్సులో భారత్‌తో పాటు 17 విదేశాలకు చెందిన ప్రముఖ న్యాయమూర్తులు, పర్యావరణ నిపుణులు, సుప్రీంకోర్టు, హైకోర్టుల న్యాయమూర్తులు, వివిధ మంత్రిత్వ శాఖల కార్యదర్శులు పాల్గొంటున్నారు. వాతావరణ సవాళ్లు, పర్యావరణ పరిరక్షణ చట్టాల అమలులో ఉన్న లోపాలు, చట్టపరమైన సమన్వయాన్ని బలోపేతం చేసే అంశాలపై ఈ సదస్సులో విస్తృతంగా చర్చించారు.

NSD

**LPG REFILL - BIOMETRIC**

అక్టోబర్ 1 నుండి సబ్సిడీ గృహావసరాల ఎల్‌పీజీ సిలిండర్ల రీఫిల్స్ కోసం బయోమెట్రిక్ ఆధార్ ఆథెంటికేషన్ తప్పనిసరి అని ప్రభుత్వం తెలిపింది. సబ్సిడీతో కూడిన రిటైల్ విక్రయ ధరకు రీఫిల్స్ ను బుక్ చేసుకోవడానికి గృహావసరాల ఎల్‌పీజీ వినియోగదారులు బయోమెట్రిక్ ఆధార్ ఆథెంటికేషన్‌ను పూర్తి చేసుకోవాల్సి ఉంటుందని పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ పేర్కొంది. దీనివల్ల సబ్సిడీ ఎల్‌పీజీ కేవలం అర్హులైన కుటుంబాలకు మాత్రమే చేరుతుందని, ప్రతి గ్యాస్ కనెక్షన్‌ను ఆధార్-ధృవీకరించిన వినియోగదారునికి అనుసంధానించడం ద్వారా, సబ్సిడీ గృహావసరాల సిలిండర్లను వాణిజ్య, పారిశ్రామిక అవసరాలకు దారి మళ్లించడాన్ని అరికట్టవచ్చని పేర్కొంది. ఇప్పటికే 27 కోట్ల 43 లక్షల మంది వినియోగదారులు ఈ ఆథెంటికేషన్‌ను పూర్తి చేసుకున్నారని పేర్కొంది. సిలిండర్ డెలివరీ సమయంలో, డిస్ట్రిబ్యూటర్ షోరూమ్‌లో, లేదా ఆయిల్ మార్కెటింగ్ కంపెనీ మొబైల్ యాప్‌ల ద్వారా ఈ ధృవీకరణను పూర్తి చేసుకోవచ్చు.

**NSD**

**VAISHNAW – SEMICONDUCTORS**

విదేశాల సైబర్ దాడులను, ఎటువంటి అంతరాయాలనైనా ఎదుర్కొనేందుకు భారత సెమీకండక్టర్ పరిశ్రమ సిద్ధంగా ఉండాలని కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కోరారు. న్యూఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ మంత్రి... చిప్‌లను డిజైన్ చేయగల దేశంగా భారత్ ఇప్పుడు ఎదుగుతున్నందువల్ల, తద్వారా తలెత్తే భౌగోళిక రాజకీయ నష్టాల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఇందుకోసం పరిశ్రమలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నీ సమన్వయంతో కలిసి పనిచేయాలని అన్నారు.

**S/B ASHWINI VAISHNAW**

**NSD**

**అమెరికా - ఇరాన్ కీలక**

అమెరికాతో దౌత్యపరమైన చర్చలను పునరుద్ధరించడానికి ఇరాన్ - అంతర్జాతీయ మధ్యవర్తులకు కీలక షరతులను తెలియజేసింది. ఒకవేళ అమెరికా తమ డిమాండ్లను తోసిపుచ్చితే యుద్ధానికి సైతం సిద్ధంగా ఉన్నామని టెహ్రాన్ హెచ్చరించింది. ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి మొహసేన్ రెజాయ్ ఈ వివరాలను వెల్లడిస్తూ... అన్ని రంగాలు, ఫ్రంట్‌లలో యుద్ధాన్ని తక్షణమే నిలిపివేయాలని , స్తంభింపజేసిన ఇరాన్ నిధులను విడుదల చేయాలని, నౌకాదళ దిగ్బంధనాన్ని ఎత్తివేయాలని తమ షరతులలో పేర్కొన్నట్లు తెలిపారు. అమెరికా తమ షరతులకు అంగీకరించని పక్షంలో తగిన రీతిలో బుద్ధి చెబుతామని కూడా హెచ్చరించారు.

NSD

**పాయల్ మెహతా అకాల మరణం**

సీనియర్ జర్నలిస్ట్, 'సిఎన్ఎన్-న్యూస్ 18' అసిస్టెంట్ ఎడిటర్ పాయల్ మెహతా అకస్మాత్తుగా కన్నుమూయడం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి, సంతాపాన్ని వ్యక్తం చేశారు. పాయల్ మెహతా క్షేత్రస్థాయికి అత్యంత చేరువగా ఉంటూ జాతీయ అంశాలపై లోతైన అవగాహనతో పని చేసిన కష్టపడే తత్వం ఉన్న జర్నలిస్ట్ అని సోషల్ మీడియా వేదికగా కొనియాడారు. ఆమె అకాల మరణం ఎంతో బాధాకరమని పేర్కొంటూ , కుటుంబ సభ్యులకు, సహచరులకు తన సానుభూతిని తెలిపారు.

కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కూడా పాయల్ మెహతా మరణం పట్ల తీవ్ర విచారాన్ని వ్యక్తం చేశారు. విలేకరిగా ఆమె చూపిన నిబద్ధత , అంకిత భావం ఆదర్శనీయమని అన్నారు.

రాజకీయాలు, పార్లమెంట్ కవరేజీలో సుదీర్ఘ అనుభవం ఉన్న పాయల్ మెహతా మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు, జర్నలిస్టులు సంతాపం ప్రకటిస్తున్నారు.

NSD

**డా. ఎస్. జైశంకర్**

గత నెలలో సంభవించిన తీవ్ర వరదలతో అతలాకుతలమైన నేపాల్‌లోని బాధితుల సహాయార్థం భారత్ మరో విడతగా 11 టన్నుల సహాయక సామగ్రిని పంపించింది. ఇందులో అత్యవసర మందులు, ఫోరెన్సిక్ పరికరాలు, టెంట్లు, హైజీన్ కిట్లు, స్లీపింగ్ బ్యాగులు, తదితర నిత్యావసర వస్తువులు ఉన్నాయి. ఈ సామగ్రిని ఇండియన్ ఎయిర్ ఫోర్స్ ప్రత్యేక విమానంలో నేపాల్ అధికారులకు అందించినట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ తెలిపింది. నేపాల్ కోలుకునేందుకు భారత్ అన్ని విధాలా మద్దతుగా నిలుస్తుందని ఈ సందర్భంగా విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్ పునరుద్ఘాటించారు.

NSD

**IMD**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, కేరళ, మాహే, తమిళనాడు, అండమాన్ నికోబార్ దీవులలో ఈరోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంద ని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అలాగే రేపటి వరకు మధ్య మహారాష్ట్ర , ఒడిశా, కర్ణాటక, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాలలో ఉరుములు , మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురియవచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది. ప్రజలు తగిన అప్రమత్తతతో ఉండాలని కూడా సూచించింది.

NSD

**WOMEN'S 10M AIR RIFLE**

జపాన్‌లో జరుగుతున్న ఐచి-నాగోయా ఆసియా గేమ్స్ లో భారత్ పతకాల బోణీ కొట్టింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్ విభాగంలో భారత షూటర్లు రజత పతకం సాధించి , ఈ ఆసియా క్రీడల్లో దేశానికి తొలి పతకాన్ని అందించారు. ఎలవెనిల్ వలరివన్ , సోనమ్ మస్కర్, విదార్స వినోద్‌లతో కూడిన భారత జట్టు మొత్తం 1,898 పాయింట్లు సాధించి రెండో స్థానంలో నిలిచింది. ఈ విభాగంలో చైనా స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకోగా , భారత్ రజతం సాధించింది. పతకాల పట్టికలో భారత్ శుభారంభం చేయడంపై క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**MANDAVIYA-ASIAN GAMES**

ఆసియా గేమ్స్ 2026లో మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ టీమ్ విభాగంలో రజత పతకం సాధించిన ఎలవెనిల్ వలరివన్ , సోనమ్ మస్కర్ , విదార్స వినోద్‌ల బృందాన్ని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవీయ అభినందించారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా స్పంది స్తూ... ఈ అద్భుత విజయంతో బోణీ కొట్టిన భారత షూటర్లకు, అలాగే ఈ ఆసియా క్రీడల్లో పాల్గొంటున్న భారత క్రీడాకారుల బృందానికి రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు దక్కాలని ఆకాంక్షించారు.

**NSD**

**ఆసియా గేమ్స్ 2026**

జపాన్‌లోని గ్రీన్ స్టేడియంలో జరిగిన ఆసియా గేమ్స్ 2026 పూల్-బి తొలి మ్యాచ్ లో భారత మహిళల హాకీ జట్టు 19-0 తేడాతో ఉజ్బెకిస్తాన్‌ను చిత్తు చేసి ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో భారత క్రీడాకారిణి దీపికా సెహ్రావత్ అత్యద్భుతంగా రాణించి ఏకంగా 8 గోల్స్ సాధించి మ్యాచ్‌లోనే ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇషికా చౌదరి 3 గోల్స్ చేయగా, లాల్తాంతులు వాంగి, నేహా చెరో రెండు గోల్స్ సాధించారు. భారత్, తన తదుపరి మ్యాచ్‌లో రేపు ఇండోనేషియాతో తలపడుతుంది.

NSD

**SANJIO DP-I 20.09.26**

**PREZ- ENVIRONMENT CONFERENCE**

President Droupadi Murmu will address Valedictory Session of the International Conference on The Future of Environment and Climate Dynamics this evening in New Delhi. The two-day Conference is being organised by the National Green Tribunal-NGT. During the session, Union Minister of Power Manohar Lal, Supreme Court Judge Justice B.V. Nagarathna, Chairperson of NGT Justice Prakash Shrivastava and Solicitor General of India, Tushar Mehta are likely to be present. A report -

**V/C**

***The Conference on the Future of Environment and Climate Dynamics, provided a platform for the exchange of judicial approaches, scientific knowledge, environmental governance practices and institutional experiences across jurisdictions. The conference witnessed the participation of environmental experts,***

***Judges of the Supreme Court of India and High Courts, District Court Judges, Secretaries of various Ministries, senior government officials and other stakeholders. It also brought together eminent Judges and judicial representatives from 17 countries. It facilitated dialogue on critical environmental and climate challenges, including gaps in policy formulation, implementation and enforcement, and explore ways to strengthen environmental governance and institutional cooperation.***

**<><>AMAN/1133**

Government has said that Biometric Aadhaar authentication is mandatory for subsidised domestic LPG refills from 1st October this year. Domestic LPG consumers will need to have completed Biometric Aadhaar Authentication to book refills at the regulated Retail Selling Price with applicable subsidy. More from our correspondent:

**[V/C- SAKLEN AKHTAR - 66 SECS]**

***Biometric Aadhaar Authentication ensures that subsidised LPG reaches only genuine and deserving households. Linking each connection to the Aadhaar-authenticated consumer will help prevent diversion of subsidised domestic cylinders for commercial and industrial use. It will remove duplicate and ineligible connections, and make subsidy delivery transparent and targeted. The P&G Ministry said the process is not meant to deny LPG to any genuine household, and every eligible consumer has several easy ways to complete it. It said 27.43 crore consumers have already completed authentication and do not need to do anything further. Authentication can be completed at the time of delivery, at the distributor's showroom, or on Oil Marketing Company (OMC) mobile apps. WITH SUPARNA, SAKLEN AKHTAR, AKASHVANI NEWS, DELHI.***

**<><><>**

Information and Broadcasting Minister Ashwini Vaishnaw has cautioned that the semiconductor industry should be prepared for cyberattacks and any kind of disruption by countries that do not want India to move up the semiconductor value chain. Talking to a media house in New Delhi, Mr Vaishnaw said India has to continuously be watchful of the potential geopolitical risks that will arise because it is now emerging as a country that can design and manufacture chips.

**[S/B -VAISHNAV - GEOPOLITICAL RISKS - 22 SECS]**

**<><><>**

Prime Minister Narendra Modi has expressed grief over the sudden demise of journalist Payal Mehta today. In a social media post, the Prime Minister described her as a hardworking journalist who remained firmly connected to the ground, bringing a deep understanding of national issues to her reporting. Meanwhile, Information and Broadcasting Minister Ashwini Vaishnaw also expressed grief over the demise of journalist Payal Mehta. In a social media post, Mr Vaishnaw said that her dedication to reporting was exemplary.

**<><><>**

Iran has communicated its conditions to international mediators for restarting negotiation with United States. It has also warned that Tehran is prepared for a decisive war if Washington rejects its demands. Mohsen Rezaei, secretary of Iran's Supreme National Security Council, said Iran's conditions included an end to the war on all fronts, the release of frozen Iranian funds and an end to the naval blockade.

**<><><>**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Coastal Andhra Pradesh, Karnataka, Keralam, Mahe, Tamil Nadu, Telangana, Andaman and Nicobar Islands today. The Met Department has predicted thunderstorms accompanied by lightning and gusty winds over Madhya Maharashtra, Odisha, Karnataka, Tamil Nadu, Puducherry and Karaikal till tomorrow.

**<><><>**

**SHUKLA MP-I 20.09.2026**

**JAISHANKAR-NEPAL**

India has sent a fresh tranche of 11 tonnes of relief material to Nepal, including medicines, forensics supplies, tents, hygiene kits, sleeping bags and other essential supplies. External Affairs Ministry said that the relief material has been handed over to the Nepali side. This was the 9th Indian Air Force plane carrying relief material to support Nepal's recovery. In a social media post, External Affairs Minister Dr S Jaishankar said that India continues to support Nepal's recovery. Nepal faced devastating floods last month, disrupting life and property.

**CB/SUPARNA/RISHU/0732**

**SANJIO DP-II 20.09.2026**

**ASIAN GAMES - HOCKEY**

In hockey, the India women's team began their Asian Games 2026 campaign with a dominant 19-0 win over Uzbekistan in their Pool B opener at Gifu Prefectural Green Stadium in Japan today. Deepika Sehrawat was the star of the match as she scored eight goals. Ishika Chaudhary scored three, while Lalthantluangi and Neha each bagged two. India will next take on Indonesia tomorrow. The opening result gave India an early platform in the tournament, with their forwards and penalty-corner attack both making an immediate impact. The match marked Savita Punia's 320th senior international cap. She joined Vandana Katariya as the joint-most capped Indian women's hockey player. Meanwhile, Baljeet completed her 50th senior international cap.

**<<<>>> PAYAL/NET/1106**

In Asian games the silver medal in the women's 10m air rifle team event at the Aichi-Nagoya Asian Games, with Elavenil Valarivan, Sonam Maskar and Vidarsa Vinod combining to deliver the country's first medal of the Games. The Indian trio finished with a team total of 1898 points, placing them behind China in the standings.

**SANJIO DP-I 20.09.2026**

**MANDAVIYA-ASIAN GAMES**

Union Minister for Youth Affairs and Sports Dr Mansukh Mandaviya congratulated Elavenil Valarivan, Sonam Maskar and Vidarsa K Vinod on winning Silver Medal in the Women’s 10m Air Rifle Team event at Asian Games 2026. In a social media post, Dr Mandaviya wished the champions and the entire Indian contingent many more moments of glory.

**<><>SAUMYA/AMAN/1122**